ఏప్రిల్ 2019

# *కలిసిన సురక్షిత జన సమూహములు (కమ్యూనిటీలు)*

***కియా ఓరా, సలాం, నమస్తే, ని హో, షాలోమ్, సాత్ శ్రీ అకాల్, గ్రీటింగ్స్***

2019 మార్చి 15 న క్రైస్ట్ చర్చ్ (Christchurch) లో జరిగిన విషాదకరమైన తీవ్రవాద దాడి తరువాత, న్యూజిలాండ్ వాసులందరికి మరియు ప్రత్యేకంగా మా ముస్లిం మరియు ఇతర జాతి సమాజాలకి మా ప్రగాఢ సంతాపం మరియు హృదయపూర్వక సానుభూతి.

మనమందరమూ ఈ సంఘటన నుంచి కోలుకోవడానికి, మీ అందరికీ మద్దతు తెలియచేయడానికి న్యూజిలాండ్ పోలీస్ శాఖ వారి పాత్ర ఎంతో కీలకమైనది. మీ అందరినీ రక్షించడానికి, సురక్షితంగా ఉండేలా సహాయం చేయడానికి ఒక బలమైన మరియు సహకార ఉనికిని అందించడంపై మేము దృష్టి సారించాము.

***న్యూజిలాండ్ ను సురక్షితంగా ఉంచడం***

దాడి చేసిన రోజున, న్యూజిలాండ్ లో జాతీయ ఉగ్రవాదం ముప్పు గరిష్ఠ స్థాయికి పెరిగింది. న్యూజిలాండ్ పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలతో కలిసి ఈ ఉగ్రవాద ముప్పు యొక్క స్థాయిని నిరంతరం సమీక్షిస్తోంది.

దాడి జరిగిన నాటినుండి, మీరు పోలీసు అధికారులు తుపాకీలను మోసుకెళ్ళడం చూసి ఉండవచ్చు. ఇది కేవలం తాత్కాలికమైన మార్పు. ఎందుకంటే, సాధారణంగా న్యూజిలాండ్ లో పోలీసులు తుపాకీలను ధరించరు.

ప్రజలు తమ దైనందిన కార్యకలాపాలకి తిరిగి రావడం, తమ ప్రార్ధనా స్థలాలను మామూలుగా సందర్శించడం చాలా ముఖ్యమైన విషయం. దీనికోసం పోలీసులు అందరికీ కనిపించడం కొనసాగిస్తూ, అందుబాటులో ఉంటూ మీ భద్రతకు సలహాలను అందిస్తారు.

***మన జన సమూహములకు (కమ్యూనిటీలకు) మద్దతు***

పోలీసులు ముఖ్యంగా ఈ సమయంలో బాధపడుతున్న వారికి భరోసా మరియు మద్దతు ఇవ్వడానికి కమ్యూనిటీ సంఘాలతో, ఇతర జాతి సమాజాలతో, ఇతర ప్రభుత్వ సంస్థలతో కలిసి పనిచేస్తున్నారు.

మేము మసీదులను మరియు ఇస్లామిక్ కేంద్రాలను ప్రజలు తిరిగి సందర్శించడంపై దృష్టి సారిస్తుండగా, ఏ వ్యక్తి లేదా సమూహం (కమ్యూనిటీ) వారు తమకు హాని అని భావిస్తే సత్వరమే పోలీసు వారిని సంప్రదించాల్సిందిగా ప్రార్థిస్తున్నాము.

**మీరు లేదా మీ కమ్యూనిటీవారు మరింత తెలుసుకోవాలనుకుంటే, మీరు సురక్షితంగా ఉండటానికి మరియు మిమ్మల్ని పోలీసులు సురక్షితంగా ఉంచడానికి, దయచేసి మీ స్థానిక పోలీసులను సంప్రదించండి.**

***పోలీసులని సంప్రదించడం ఎలా***

పోలీసులతో మాట్లాడటానికి మరియు సహాయం కోసం అడగడానికి మీకు ఎల్లప్పుడూ స్వాగతం

- **అత్యవసర పరిస్థితిలో, 111 నంబరుకు కాల్ చేయండి.**
- ఇది అత్యవసరమైన పరిస్థితియో కాదో మీరు నిర్ణయించుకోలేకపోతే మరియు మీరు ఇప్పటికీ భయంలో వుంటే, 111 నంబరుకు కాల్ చేసి పోలీస్ కోసం అడగండి. మీరు ఏం చేయాలో మేము చెప్తాము.
- అత్యవసరము కానిచో, మీ స్థానిక పోలీసులకు కాల్ చేయండి లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ ను సందర్శించండి. సంప్రదించు వివరాలను ఆన్ లైనులో కనుగొనండి: **www.police.govt.nz/contact-us**
- ఎల్లప్పుడూ అనుమానాస్పద కార్యకలాపాలను పోలీసులకి తెలియచేయండి. ఒకవేళ మీకు దీని గురించి చెప్పడం అసౌకర్యంగా అనిపిస్తే, మీరు ఎల్లప్పుడూ 0800 555 111 నంబరు మీద అజ్ఞాత వ్యక్తిగా సంప్రదించవచ్చు లేదా ఆన్ లైనులో వివరాలు పంపవలసిన చిరునామా: **www.crimestoppers-nz.org**
- ఒక నేరాన్ని నివేదించినప్పుడు, ఈ విషయాలను గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం సాక్ష్యంగా చేర్చగలిగే ఏదైనా తాకకుండా వుండటం, ఏదైనా సంబంధిత వివరాలు ఉంటే, ఛాయాచిత్రాలను తీసుకోండి (ఉదాహరణకు, విధ్వంసం లేదా ఇతర ఆస్తి భంగం).

- మీకు లేదా ఇతరులకు వ్యక్తిగతంగా లేదా ఆన్ లైన్లో భయపడే బెదిరింపులు చేస్తే, పోలీసులని వెంటనే సంప్రదించండి. ఇది జాతి, రంగు, జాతీయత లేదా మతం ఆధారంగా శత్రుత్వాన్ని ప్రేరేపించే ఏదైనా సంఘటన అయి ఉండవచ్చు.

- మీరు ఏ ఇతర సంఘటనల గురించి పోలీసులకు చెప్పాలో నిర్ధారించుకోండి. అది ఇటీవల సంభవించిన ఆందోళన కావచ్చు. పోలీసులకు ఆ సంఘటన మిమ్మల్ని ఎలా ప్రభావితం చేసిందో తెలియచేయండి - ఆ విధంగా మేము మీకు అవసరమైన మద్దతుకు మీరు కనెక్ట్ చేయబడ్డారని నిర్ధారించుకోవచ్చు.

- మీ జాతి సమాజాలతో పోలీస్ ప్రత్యేక అధికారులు దేశవ్యాప్తంగా పని చేస్తున్నారు. వారు మీ కమ్యూనిటీల్లో భద్రతను మెరుగుపరిచేందుకు మీతో కలిసి పనిచేయడానికి ఏవైనా ఆందోళనలను వినడానికి సన్నద్ధంగా ఉన్నారు. సంప్రదింపు వివరాలను ఆన్ లైనులో కనుగొనండి: **www.police.govt.nz/ethnic-liaison-officers**

**న్యూజీలాండ్ పోలీస్ విలువలు**

వృత్తి, మర్యాద, సమగ్రత, మావోరీ మరియు ట్రీటీకి నిబద్ధత, తాదాత్మ్యం మరియు విలువైన వైవిధ్యం